# ఒకసారి ఏపీ మోడల్ స్కూల్ వైపు చూడండి సారు..!





ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 17:
నంద్యాల పట్టణం శివారు లోని క్రాంతి నగర్ లో ఉన్న ఏపీ మోడల్ స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు స్కూల్ ప్రాంగణంలో మరియు స్కూల్ వరండా నందు ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు స్కూల్ భవనం పూర్తిగా వర్షపునీరు కారుతున్నది, అదేవిధంగా ఏపీ మోడల్ స్కూల్ ప్రాంగణమంతా శిథిలావస్థకు చేరుకున్నది. అయితే మెరుగైన వసతుల కోసం గత ప్రభుత్వం నందు బిల్డింగును అభివృద్ధి కొరకు భవనాన్ని మరమ్మతులు చేసినప్పటికీ, చిన్నపాటి వర్షానికి కూడా బిల్డింగ్ నుంచి పై భాగంలో చెమ్మ దిగి పిల్లల చదువులకు ఉపాధ్యాయులకు ఆటంకం కలిగిస్తున్నది. ఇక్కడ పనిచేస్తున్న ఉపాధ్యాయులు పిల్లలకు బోధించడానికి ప్రదేశం లేక నానా అగసాట్లుపడుతున్నారు. నంద్యాల జిల్లా అయినప్పటికీ స్కూలు యొక్క అభివృద్ధిని ఏ అధికారులు పట్టించుకోకపోవడం పట్ల ఇలాంటి దుస్థితిని ఎదుర్కొనవలసి వస్తూ ఉన్నది. ఇకనైనా ఇలాంటి దుస్థితి లేకుండా పిల్లలకు మంచి సంరక్షణ ఉండేటువంటి ప్రదేశంలో బోధన చేయవలసిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు. ఏపీ మోడల్ స్కూల్ కు నూతనంగా స్థలాన్ని కేటాయించి కొత్త భవనాన్ని నిర్మించాలని స్కూల్ విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. తుఫాన్ కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఏదైనా సంఘటన సంభవిస్తే ఎలా అని ప్రజల ప్రశ్నిస్తున్నారు . తక్షణమే ఈ విషయంపై విద్యాశాఖ మంత్రి జోక్యం చేసుకొని విద్యార్థులకు మరో భవనంలోకి విద్యార్థులను మార్చేలా ఏర్పాటు చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యం



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 17:
పల్లె పండుగతో గ్రామ స్వరాజ్యం సాధ్యమని టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూ.30లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి చంద్రమౌళీశ్వర్ రెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, అధికారులు, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని అన్నారు. మహానంది మండలం సీతారామపురం గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా రూ.10 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి ఆమె భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల, పంచాయతీరాజ్ ఏఈ రాజశేఖర్ రెడ్డి, ఎస్సై ఎన్. రామ్మోహన్ రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**-వాల్మీకి మహర్షి రచించిన "రామాయణం మహాకావ్యం" సమస్త మానవాళికి ఆదర్శం.**

**-వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 17:**
నంద్యాల జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో నేడు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో మహానుభావులు జన్మించిన పుణ్యభూమి భారతదేశం. ఈ తరం వారు వాల్మీకి మహర్షి లాంటి మహనీయుల జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తి పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా




అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా సాధించగలుగుతారు. అలాంటి ఓ మహనీయుడు వాల్మీకి మహర్షి అని నేడు ఆయన జయంతిని మనం జరుపుకుంటున్నాము. వాల్మీకి మహర్షి గొప్ప మానవతా విలువలను, ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణం లాంటి మహాకావ్యాన్ని రచించి, సమాజానికి అందించిన వాల్మీకి మహర్షి చూపిన దారిలో మనందరం నడవాలని, నేడు ఆయన జయంతి సందర్భంగా మనమందరం వాల్మీకి మహర్షిని స్మరించుకొంటూ అందరికి ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు అర్మడు రిజర్వ్ డీఎస్పీ శ్రీనివాసులు ఆర్ఐ మంజునాథ్,నాగభూషణం, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 17:
మహానంది మండలం పుట్టుపల్లె గ్రామంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను టిడిపి నాయకుడు వాల్మీకి రామచంద్రుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మహానంది తాహాశీసిల్దార్ పి.రమాదేవి ముఖ్యఅతిథిగా హాజరై, వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సంస్కృత భాషలో ఆదికవి, శ్రీరాముని చరిత్రను అద్భుతంగా రాసిన మహనీయుడని, రామాయణాన్నిమనకు అందించిన మహర్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విఆర్ఓ అక్బర్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర నాయక్, జాతీయ అంబేద్కర్ ఫెలోషిప్ అవార్డు గ్రహీత, జాతీయ ఉత్తమ సేవా రత్న అవార్డు గ్రహీత గద్వాల రామకృష్ణుడు, మండల టిడిపి నాయకులు గడ్డం నాగ పుల్లయ్య, కంచర్ల శివశంకర్, కాకర్ల శివ, గుద్దేటి నాగరాజు, దస్తగిరి, హరినాథ్ రెడ్డి, రామయ్య, ప్రతాప్ ,మద్దిలేటి, సుంకులయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భారత్, ఆస్ట్రేలియా దేశాల బంధం బలోపేతం

**- సంబంధాలు బలపడితే మానవాళి మనుగడ మెరుగుపడుతుంది.**

**-ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి చెందుతోంది.**

**-నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 17:
కొన్ని సంవత్సరాలుగా నా భారత దేశం 4%+% 5జీ ని అన్ని రంగాలలో విస్తరించిందని,
మమ్మల్ని ఒకప్పుడు ఫ్రాగిల్ ఫైవ్ అని పిలిచేవారని, బలహీనమైన ఐదు నుండి, మేము ఇప్పుడు మొదటి ఐదు స్థానాలకు చేరుకున్నామని, త్వరలో ప్రపంచంలోని మొదటి మూడు ఆర్థిక వ్యవస్థలకు భారత దేశం చేరుకుంటుందని,
మా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వల్లే ఇది సాధ్యమైనదని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
గురువారం ఆస్ట్రేలియా మెల్ బోర్న్ విక్టోరియన్ పార్లమెంట్ ఉభయ సభలో నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు.
ఈ సందర్భంగా ఆస్ట్రేలియా పార్లమెంట్ ఉభయ సభలో ఆమె మాట్లాడుతూ..
భారతదేశ జనాభా, శాస్త్రీయ ఆధారం, పారిశ్రామిక బలంతో పాటు స్వాభావిక సృజనాత్మకత, శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశం, ఆస్ట్రేలియా యొక్క సాంకేతిక, శాస్త్రీయ, శక్తి నైపుణ్యాలను జోడించినప్పుడు మానవాళి ప్రయోజనం కోసం భారత్ ఆవిష్కరణలను రూపొందించడంలో సహాయపడతాయన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో గత దశాబ్దంలో భారతదేశంలోని అన్ని గృహాలు విద్యుదీకరించబడ్డాయని, పేదలకు 4 కోట్లకు పైగా పక్కా గృహాలు నిర్మించబడ్డాయని, స్వచ్ఛమైన తాగునీరు 11 కోట్ల కుటుంబాలకు చేరుతుందని , 10 కోట్లకు పైగా కుటుంబాలకు గృహ గ్యాస్ కనెక్షన్లు అందించబడ్డాయని, 11




కోట్లకు పైగా గృహ మరుగుదొడ్లు నిర్మించబడ్డాయని, 34 కోట్ల మంది భారతీయులు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజారోగ్య బీమా పథకం కిందకు తీసుకురాబడ్డారని, ఈ చర్యలన్నింటి ఫలితంగా 25 కోట్ల మందికి పైగా పేదరికం నుంచి విముక్తి పొందారని, ఇది మా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నవ భారతం అని ఎంపీ బైరెడ్డి శబరి వివరించారు.
2024లో ప్రజలు మోదీని దేశ నాయకుడిగా ఎన్నుకోవడమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా కూడా ఆయనకు పూర్తి మద్దతునిస్తున్నారని,
ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో చంద్ర బాబు నాయుడు క్లీన్ స్వీప్ చేశారని . భారతదేశంలో పెట్టుబడి సంస్కరణలను ప్రారంభించిన వ్యక్తి అయినందున చంద్రబాబు పేరు ప్రపంచవ్యాప్తంగా సుపరిచితం అయిందని, చంద్రబాబు నాయుడు పాలనలో హైదరాబాద్ భారతదేశానికి సాంకేతిక రాజధానిగా మారిందని, ఆంధ్రరాష్ట్రానికి వాణిజ్య సంబంధాల గొప్ప చరిత్ర ఉందని, భారతదేశ మహిమాన్విత సంవత్సరం శిఖరాగ్రంలో ఉన్నప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్ గణనీయమైన సహకారం అందించిందని, మా కొత్త రాజధాని అమరావతి ఒకప్పుడు భారతదేశం కలిగి ఉన్న ఈ అద్భుతమైన గతానికి నిదర్శనం అని ఆమె చెప్పారు.
ఆస్ట్రేలియా, భారతదేశం కేవలం హిందూ మహాసముద్రం ద్వారా మాత్రమే కాకుండా, పెద్ద భారతీయ ప్రవాసులతో కలిసి ఉన్నాయని, భారతదేశం, ఆస్ట్రేలియా గేమ్ ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడా ఈవెంట్‌లలో ఒకటిగా ఉన్న క్రికెట్ ద్వారా మా సంబంధం మరింత బలపడిందని ఆస్ట్రేలియా పార్లమెంట్ ఉభయ సభలనుద్దేసించి నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రసంగించారు.
మన రెండు దేశాల సంస్థలు, ప్రజలు, సంస్కృతి, చరిత్ర సంప్రదాయాలు కొత్త ప్రపంచ క్రమాన్ని రూపొందిస్తాయని నేను ఖచ్చితంగా నమ్ముతున్నానని, నేను మీ-కెరెన్‌ను అనుకరించినందుకు మీ అందరికీ మరోసారి ధన్యవాదాలు చెప్పాలనుకుంటున్నానని ఎంపీ బైరెడ్డి శబరి అన్నారు.

# నూతన ఎంపీడీఓ ను సన్మానించిన మర్కస్ మసీదు అధ్యక్షులు పి ఎం డి ఉస్మాన్



ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల అక్టోబర్ 17 : శిరివెళ్ల మండలానికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి గా ఎంపీడీఓ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సి శివ మల్లేశ్వరప్ప ని శిరివెళ్ల మర్కస్ మసీదు అధ్యక్షులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పీ ఎం డి ఉస్మాన్ సార్ గురువారం ఘనంగా సన్మానం చేశారు. గతంలో ఈఓపిఆర్డిగా విధులు నిర్వహించి పదోన్నతి పై పలు ప్రాంతాల్లో ఎంపీడీవో గా బాధ్యతలు విజయవంతంగా నిర్వహించి శిరివెళ్ల ఎంపీడీవో గా తిరిగి రావడం హర్షించదగ్గ విషయం అని ఉస్మాన్ సార్ పేర్కొన్నారు. శిరివెళ్ల మండలానికి ఒక అవగాహన కలిగినటువంటి అధికారి రావడం పట్ల అభివృద్ధి సంక్షేమానికి బాటలు పడుతాయన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప కు విధి నిర్వహణలో స్వేచ్ఛ స్వాతంత్రం శిరివెళ్ల మండలంలో పుష్కలంగా ఉంటుందని అర్హతలే ప్రామాణికంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిల ప్రియ ప్రభుత్వ పాలనా సారథ్యంలో పేదరిక నిర్మూలనకు కృషి చేయాలని ఉస్మాన్ సార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మర్కస్ మాషీదు సెక్రటరీ విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ మునాఫ్, 104 బూత్ ఇన్చార్జి పి వసిం అక్రం ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమాత్ కు వెళ్లి వచ్చిన వారిని అభినందించిన ఎన్ ఎండి ఫిరోజ్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 17:**
నంద్యాల పట్టణం నుండి 40 రోజుల జమాత్ కొరకు జమ్మూ కాశ్మీర్ శ్రీనగర్ వెళ్లి వచ్చిన నంద్యాల తెలుగుదేశం నాయకులు నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఫిరోజ్ ని సత్కరించడం జరిగింది. అనంతరం ఫిరోజ్ మాట్లాడుతూ జమాత్ కు వెళ్లడం మంచి ఆలోచన అని ఈ మార్గం చాలా గొప్పదని ఆయన అన్నారు.



## వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శం



ఆంధ్ర ప్రగతి మహానందిఅక్టోబర్ 17:
వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికీ ఆదర్శమని మహానంది టీడీపీ నాయకులు గంగిశెట్టి మల్లికార్జున, రంగస్వామి అన్నారు. గురువారం మహానందిలో వాల్మీకి సంఘం నాయకుడు పటాల శ్రీను ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వారు మాట్లాడుతూ వాల్మీకి సామాన్య వ్యక్తిగా జీవించి బోయవాణిగా జీవితం గడిపి సప్తఋషులు బోధనల ద్వారా మహర్షిగా మారి అద్భుతమైన రామాయణాన్ని రచించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ వెంకటేశ్వర్లు, రామచంద్రుడు, వాల్మీకి సంఘం నాయకులు శంకర్, మద్దిలేటి, సుంకన్న, రాము, బాలప్ప, రంగడు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# సకాలంలో స్పందించిన నంద్యాల జిల్లా పోలీసులు


**-పోయిందనుకున్న బంగారం 24 గంటల లోపల ఫిర్యాదుకి అందజేసిన నంద్యాల త్రీ టౌన్ పోలీసులు.**

**-నంద్యాల త్రీ టౌన్ పోలీస్ అధికారులకు వారి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేసిన బాధితురాలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 17:
నంద్యాల మండలం రైతు నగరం గ్రామానికి చెందిన శైలజ w/o రాముడు అను ప్రయాణికురాలు హైదరాబాద్ నుండి నెల్లూరు బయలుదేరిన ఏ ఆర్ ట్రావెల్స్ ప్రయాణిస్తూ తన గమ్యస్థానం నంద్యాల రైతు నగరం వద్ద దిగిపోతూ 06 తులాల బంగారు ఆభరణాలు కలిగిన తన యొక్క బ్యాగ్ ను మర్చిపోవడం బస్సు దిగి వెళ్లిపోవడం జరిగింది. వెంటనే బాధితురాలు నంద్యాల త్రీ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా సకాలంలో నంద్యాల త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి స్పందించి తన సిబ్బంది సహాయంతో ఏ ఆర్ ట్రావెల్స్ లో ప్రయాణించిన ప్రయాణికుల వివరాలను సేకరించి వారి ఫోన్ నెంబర్ ఆధారంగా ప్రతి ఒక్కరికి ఫోన్ చేసి విచారణ చేసి పోగొట్టుకున్న బ్యాగును అందులోని ఆరు తులాల




బంగారమును ఫిర్యాదికి 24 గంటల లోపల అందించడం జరిగింది. సకాలంలో స్పందించి తన యొక్క ఆరు తులాల బంగారు ఆభరణాలను ఇప్పించిన నంద్యాల పోలీస్ వారికి ఫిర్యాది శైలజ కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రభుత్వ ఖాజీల సమస్యలను పరిష్కరిస్తాం.!

**-మైనార్టీల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం.**

**-రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.**

**-ప్రభుత్వ ఖాజీల తో మంత్రి ఫరూక్ సమావేశం.**



ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 17:
రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల సమస్యలన్నింటినీ ప్రణాళికాబద్ధంగా పరిష్కరిస్తామని రాష్ట్ర మైనారిటీ సంక్షేమ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని మైనారిటీ సంక్షేమ న్యాయశాఖ పేషీలో మంత్రి ఫరూక్ తో రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీల ప్రతినిధులు సమావేశమయ్యారు. తాము ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యలను మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి కె హర్షవర్ధన్, వర్క్ బోర్డ్ సీఈవో అబ్దుల్ ఖదీర్ కు ఖాజీల సంఘం తరపున సవివరంగా వివరించారు. ఖాజీల ప్రతినిధులు మంత్రి ఫరూక్ దృష్టికి పలు సమస్యలను వివరించి వినతి పత్రాన్ని అందజేశారు.రాష్ట్రంలోని ప్రభుత్వ ఖాజీలుగా కొన్ని సమస్యలను ఎదుర్కొంటున్నామని,పదే పదే సమస్యలను గత వైసిపి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ వైసిపి ప్రభుత్వం పరిష్కరించలేదని మంత్రి ఫరూక్ కు వివరించారు.తమ సమస్యలన్నీ చాలాన్యాయమైనవని,పరిష్కరించడానికి సహేతుకమైనవని వీలైనంత త్వరగా పరిష్కరించి మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామన్న సంకేతాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు. సియం నారా చంద్ర బాబు నాయుడు నాయకత్వంపై ముస్లిం సమాజంలోని మెజారిటీ వారికి అపారమైన విశ్వాసం, ఉందని, ముస్లిం సమాజం సురక్షితంగా ఉంటుందని తాము అందరం బలంగా విశ్వసిస్తున్నామని పేర్కొన్నారు. సుపరిపాలన కోసం ఎలాంటి సంకోచం లేకుండా టీడీపీని గెలిపించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు తామంతా సమిష్టిగా ఓటేశామని, ముస్లిం సమాజ అభివృద్ధి కొరకు, రాష్ట్ర సంక్షేమం కోసం నారా చంద్ర బాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూడడానికి తాము (ప్రభుత్వ కాజీలు) కష్టపడి పని చేసామని,ముస్లిం సమాజ ప్రజలను ప్రేరేపించి చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటుకు తీవ్రంగా కృషి చేశామని పేర్కొన్నారు.
దుల్హన్ పథకం కింద ప్రయోజనం పొందేందుకు గత ప్రభుత్వం విధించిన అసమంజస నిబంధనను మార్చాలని కోరారు.వైసిపి ప్రభుత్వం ప్రభుత్వ ఖాజీల నియామకంలో చట్ట నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని ఖాజీ ల సంఘం నాయకులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఖాజీల చట్టం, 1880 ప్రకారం ప్రభుత్వం ఖాజిలను నియమిస్తుందని, ఇది కేంద్ర ప్రభుత్వ చట్టమని, ఒక అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రభుత్వ ఖాజీని మాత్రమే నియమించడం ఇప్పటివరకు జరుగుతున్నదని అన్నారు. అయితే వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకే ప్రాంతానికి ఒకరి కంటే ఎక్కువ మంది ఖాజీలను నియమించి ముస్లిం సమాజంలో విభజనలను, సమస్యలను సృష్టించిందని ఆరోపించారు. వైసీపీ ప్రభుత్వ చట్ట వ్యతిరేక చర్యలతో ఖాజీల పవిత్రత, విధులను పాడు చేసే ఎన్నో అవాంతరాలు తలెత్తాయని అన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ఒక అసెంబ్లీకి ఒక ఖాజీని మాత్రమే నియమించాలని మంత్రి ఫరూక్ కు విన్నవించారు.
ప్రస్తుతం ఒక ప్రభుత్వ ఖాజీ ఉన్నచోట మరొక ఖాజీని నియమించ కూడదని లేదా అదనపు ఖాజీని నియమించకూడదని కోరారు. గతంలో 3 మరియు 10 సంవత్సరాల కాల పరిమితితో ఖాజీల నియామకం జరిగిందని, కాల పరిమితి రద్దుచేసి వారి పోస్టులను క్రమబద్ధీకరించాలని కోరారు.

## అన్నం సుబ్బయ్య లేని లోటు తీర్చలేనిది.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 17:
నంద్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ దగ్గర నివాసం ఉంటున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్ తండ్రి అన్నం సుబ్బయ్య ఈ నేలా 5 వ తేదీ మృతి చెందారు. గురువారం రైల్వే స్టేషన్ దగ్గర వారి నివాసంలో పెద్దకర్మ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నంద్యాల తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొని చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఏవిఆర్ ప్రసాద్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో 15వ వార్డు టిడిపి ఇంచార్జ్ ఎబినేజర్ కౌన్సిలర్ నాగార్జున , రవి సుబ్బయ్య , ఇసుక చాంద్ , గుల్లి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ట్రాక్టర్ ని ప్రారంభించిన ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 17:
నంద్యాల మైనార్టీ నాయకులు అన్వర్ హుస్సేన్ నూతన మహేంద్ర 275 డిఐ నీ కొనుగోలు చేయడం జరిగింది . ఈ టాక్టర్ ను తన అభిమాన నాయకులు నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అనంతరం ఫిరోజ్ ట్రాక్టర్ ను నడిపి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది వ్యాపార రంగంగా వారు ఈ ట్రాక్టర్ ను కొనుగోలు చేయడం జరిగిందని వారి వ్యాపారం బాగా జరిగి ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఫిరోజ్ కోరుకున్నారు. కార్యక్రమంలో అక్బర్ పాల్గొన్నారు

## ఘనంగా శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి.




**ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 17:**
శ్రీకృష్ణదేవరాయలు వర్ధంతి సందర్భంగా ఆళ్లగడ్డ టౌన్ ఎద్దుల బాపమ్మ కాలేజీ ఎదురుగా ఉన్నటువంటి శ్రీకృష్ణదేవరాయల విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఆళ్లగడ్డ బలిజ సంఘం నాయకులు నల్లగట్ల బాలుడు, డాక్టర్ ఎంవి ప్రసాద్, మైలేరి మల్లయ్య మరియు సంగీయులు. అనంతరం నల్లగట్ల బాలుడు మీడియాతో మాట్లాడుతూ బలిజ సంగీలు ఐకమత్యంతో రాజకీయంగా, ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. డాక్టర్ ఎం వి ప్రసాద్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశాన్ని పరిపాలించినటువంటి శ్రీకృష్ణదేవరాయలు ఆదర్శంగా తీసుకొని రాజకీయ నాయకులు పరిపాలన చేయాలని తెలియజేశారు. మాట్లాడుతూ మైలేరి మల్లయ్య మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు ఒక ప్రాంతానికో, ఒక కులానికో చెందిన వ్యక్తి కాదని, దేశభాషలందు తెలుగు లెస్స అని తెలియజేసిన చక్రవర్తి అని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ ఏర్పాటులో అన్ని వర్గాల తో పాటు బలిజలు కీలక పాత్ర పోషించారని కనుక బలిజల సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అండగా ఉంటారని తెలియజేశారు. ఆళ్లగడ్డ టౌన్ లో శ్రీకృష్ణ దేవరాయలు పెద్ద విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అందుకు కూటమి ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ దృష్టికి తీసుకెళ్లి విగ్రహ ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బలిజ సంగీయులు అర్జి గారి నరసింహుడు, సిద్ధి సత్యం, రాందాసు, వెంకటస్వామి, ఆకుల వెంకటసుబ్బయ్య, మద్దిలేటి, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, వీరయ్య పాంపల్లి శ్రీకాంత్, బాలస్వామి, నవీన్ ,బాలయ్య, ఈశ్వరయ్య, ఏరువ కృష్ణమూర్తి, వెంకట చంద్రుడు, శ్రీధర్తదితరులు పాల్గొన్నారు.

## పల్లె పండగ... ప్రగతికి అండగా..!

**-పల్లె పండుగతో ప్రగతి బాట పట్టనున్న పల్లెలు.**

ఆంధ్ర ప్రగతి రుద్రవరం అక్టోబర్ 17:
పల్లె పండుగ వారోత్సవాలలో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గం, రుద్రవరం మండలం, చిత్రేనిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆళ్లగడ్డ నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, రుద్రవరం ఎంపీడీవో భాగ్యలక్ష్మి, టిడిపి నాయకులు కోరే సంజీవ రాయుడు, పంచాయతీ సెక్రెటరీ చైతన్య రెడ్డి. అనంతరం మైలేరి మల్లయ్య మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న ఎన్డీఏ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలలో భాగంగా 4,500 కోట్ల నిధులతో చేపట్టబోతున్న 30 వేల పనులు 8 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని, 3,000 వేల కిలోమీటర్ల సిమెంటు రోడ్ల నిర్మాణం, 500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్ల నిర్మాణం, 25 వేల గోకులాలు, 10,000 ఎకరాలలో నీటి సంరక్షణ ట్రెంచులు ఈ నిర్మాణ పనులను సంక్రాంతి లోపు పూర్తి చేయవలసిందిగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు ఆదేశించారని తెలియజేశారు. చిత్రేనిపల్లె గ్రామంలో 8 లక్షలతో సిమెంట్ రోడ్డుకు భూమి పూజ చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన నాయకులు ముద్దం నాగప్రసాద్, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, రామలింగం, పగలాల సుబ్బారావు, మల్లికే చిన్నయ్య, దూదేకుల ఇమాములు, గోపు సుబ్బారావు, నగిరి నరసింహ, దూదేకుల పీరయ్య, గోపు కిట్టయ్య, పడకండ్ల నరేంద్ర గౌడ్, గవాజి పెద్ద మాధవరాయుడు, శీల శీను, గువ్వల లక్ష్మీనారాయణ మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# రామాయణంను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి.

## -రామాయణంలోని మహాకావ్యాలను ఆదర్శంగా తీసుకోండి.
## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 17:
వాల్మీకి రచించిన రామాయణ మహా కావ్యాన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని నంద్యాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఉన్న మహాకవి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ముస్తఫా అహ్మద్ తదితరులు వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు



వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నామన్నారు. జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వాల్మీకి జయంతిని అందరి సమక్షంలో నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. కుటుంబం ఎలా ఉండాలి, సత్ప్రవర్తనతో ఎలా మెలగాలి, సమాజం ఒక సన్మార్గంలో నడవడానికి ఎటువంటి ఆచరణలు ఉన్నాయన్న విషయాలు రామాయణంలో చక్కగా ప్రస్ఫుటించారని వీటన్నింటినీ ఆదర్శంగా తీసుకుని ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కలెక్టర్ సూచించారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని దేశమంతా రామాయణంలోని శ్లోకాలను పఠిస్తూ శోభాయాత్ర నిర్వహించుకోవడం సంతోషదాయకంగా ఉందన్నారు.

# ఘనంగా ఉర్దూ సాహిత్య వేత్త "సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్" జయంతి వేడుకలు.

## - ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్.



ఆంధ్ర ప్రగతినంద్యాల,టౌన్ అక్టోబర్ 17:
నంద్యాల జిల్లా ఇమామ్ ల సంఘం జిల్లా అధ్యక్షులు హఫీజ్ అంజద్ భాష సిద్దిఖి అధ్యక్షతన స్థానిక ఆర్. టీ. సి. బస్ స్టేషన్ సమీపంలో ఉన్న అన్జుమన్ షాదిఖానా లో సంఘ సంస్కర్త, ఉర్దూ సాహిత్య వేత్త సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ జయంతి వేడుకలు



ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా టి. డీ. పి. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన రాయల్ సీమ స్థాయి ఉర్దూ సెమినారు కు డా. అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీ అధ్యాపకులు డా. ఎస్. ఎస్. మొయనిద్దీన్, కడప నుండి ప్రముఖ ఉర్దూ సాహిత్య వేత్తలు సత్తార్ ఫైజి, మగ్బుల్ అహ్మద్, ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్ వారు పాల్గొని పరిశోధన పత్రాలు, వ్యాసాలు సమర్పించారు. .ఈ సందర్భంగా సత్తార్ ఫైజీ, మఖ్బూల్ అహ్మద్ వారు ప్రముఖ ఉర్దూ డ్రామా "కడప ఉర్దూ కామెడీ షో" డ్రామా సన్నివేశాలు హజరయన వారి కి ఉల్లాసం, ఉత్సాహం కలిగించింది. ఈ సందర్భంగా టి. డీ. పి. నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మైనారిటీ ఉర్దూ, తెలుగు మాధ్యమం విద్యార్థుల కు సిడం ద్వారా జొయ ఉర్దూ కొచింగ్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ నిర్వహించి, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ గారి చేతుల మీదుగా ఉచిత మెటీరియల్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. త్వరలో మినిస్టర్ ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ గారి కృషీ తొ మైనారిటీ ముస్లిం, ఎస్. సి. ఎస్. టి, తదితర విద్యార్థులకు జొయ కోచింగ్ సెంటర్ ద్వారా ఉర్దూ మీడియం మరియు తెలుగు మాధ్యమం విద్యార్థుల కు ఉచితం గా కోచింగ్, మరియు మెటీరియల్ పంపిన చేయడం జరుగుతుందని తెలిపారు.
ఆంధ్ర ప్రదేశ్ ఉర్దూ టిచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ సి. అబ్దుల్ అజీజ్ అభ్యర్థన మేరకు, నంద్యాల జిల్లా లో మినిస్టర్ ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ గారి కృషి తొ ప్రధాన మంత్రి 15 సూత్రాల కమిటీ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు..
మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్. ఎమ్. డీ. ఫారూఖ్ కృషి తొ ఎమ్. హెచ్. ఆర్. డి. ఢిల్లీ వారు మన రాష్ట్రానికి మంజూరైన 238 లాంగ్వేజ్ ఉర్దూ పండిట్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు చేపట్టారని తెలిపారు. తదనంతరం వ్యాసాలు సమర్పించీన వారికి, ప్రతిభ చూపిన విద్యార్థులకు ముఖ్య అతిథీ ఎన్. ఎమ్. డీ ఫెరొజ్ గారి చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెడల్స్ తొ సత్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున, ఉర్దూ డి.ఐ అస్మద్దీన్ , మౌలానా మహబూబ్ బాషా, ప్రోగ్రామ్ కన్వీనర్లూ అబ్దుల్ అజీజ్, అంజద్ షరీఫ్, ఆర్గానైజింగ్ సెక్రటరీ షమీమ్ బాను, షమీమ్ బెగం వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయండి

## -ఉపాధి హామీ లక్ష్యాలను చేరుకోండి.-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 17:
పల్లె పండుగలో శంకుస్థాపన సిసి రోడ్లకు వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉపాధి హామీ లక్ష్యాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్దన్ రావు, హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ పల్లె పండుగలో శంకుస్థాపన చేసిన 1026 సీసీ రోడ్లకు వర్క్ ఐడి వారీగా వెండర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఈనెల 20వ తేదీలోగా పూర్తి చేయాలని ఎంపీడీఓ, మండల ఇంజనీర్లను కలెక్టర్ ఆదేశించారు. మండలానికి 1000 చొప్పున సోక్ పిట్స్, ఎగువ ప్రాంతాల్లో ఫారం ఫాండ్స్, వందరోజుల పని దినాలు, గోకులం షెడ్లు, రూఫ్ వాటర్ స్ట్రక్చర్ నిర్మాణాలు, నర్సరీలు, పల్లె వనాల పనులకు ప్రతిపాదనలు సమర్పించి పరిపాలన ఉత్తర్వులు పొందాలని కలెక్టర్ తెలిపారు. వచ్చేవారం



నుంచి సంబంధిత అంశాలపై సమీక్షిస్తానన్నారు. లేబర్ బడ్జెట్లో గోస్పాడు, మిడుతూరు, దొర్నిపాడు, పాములపాడు మండలాల్లో ప్రగతి అధ్వానరీతిలో ఉందని వచ్చే వారానికి మెరుగు పరచకపోతే సంబంధిత ఏపీఓలను జిల్లా కేంద్రానికి పిలిపించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి హామీ లక్ష్యాలను నీరుగార్చే ఏపీవోలు జిల్లాల అవసరం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. హౌసింగ్ మాండేస్ చేయడానికి కూడా ఎందుకు ఇబ్బంది పడుతున్నారని కలెక్టర్ ప్రశ్నించారు. వందరోజుల పని దినాల లక్ష్యంలో కూడా పాణ్యం, గోస్పాడు, చాగలమర్రి, బనగానపల్లె మండలాలు జీరో ప్రగతి చూపారని అసంతృప్తి వ్యక్తం చేశారు. మంచి వర్షాలు పడుతున్నా మొక్కల పెంపకంలో డోన్, కోయిలకుంట్ల, ప్యాపిలి మండలాలు ప్రగతి చూపడం లేదన్నారు. ఈ వారం మూడు ఫారం పాండ్స్ పూర్తి చేశారని, డోన్ లో వాటర్ టేబుల్ పెంచాల్సిన అవసరం ఉందని ఒక్కో మండలానికి 30 ఫారం పాండ్స్ చొప్పున లక్ష్యాన్ని కేటాయించాలని డ్వామా పిడిని కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న రూఫ్ వాటర్ హార్వెస్ట్ స్ట్రక్చర్లను 15 రోజులలో పూర్తి చేయాలని ఏపీడీలను కలెక్టర్ ఆదేశించారు. ఆత్మకూరులో 2, డోన్ లో 5, కోవెలకుంట్ల 5, నంద్యాలలో 2 రూఫ్ వాటర్ షెడ్లు పెండింగ్లో ఉన్నాయన్నారు. అలాగే పూర్తికాని గోకులం షెడ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఏపీడీలను ఆదేశించారు.

# ఇళ్ల నిర్మాణాల వేగాన్ని పెంచండి

## -గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 2.19 కోట్ల రూపాయల జమ.
## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 17:
ప్రధానమంత్రి ఆవాజ్ యోజన కింద చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పెంచి వేగాన్ని పెంచి నిర్దేశించిన లక్ష్యాల్ని పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లను ఆదేశించారు.గురువారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గృహ నిర్మాణాల ప్రగతిపై సమీక్షించారు. ఈ సమావేశంలో డ్వామా పిడి జనార్దన్ రావు, హౌసింగ్ ఈఈ హరిహర గోపాల్ తదితరులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ




ఎంపీడీఓలు, మండల ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో తిరిగి లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణాల వేగాన్ని పెంచాలని కలెక్టర్ ఆదేశించారు. లబ్ధిదారుల ఇబ్బంది తెలుసుకొని ఇసుక, సిమెంటు ఇతర మెటీరియలలో సరఫరా లో ఉన్న ఇబ్బందులను తొలగించాలన్నారు. ఇళ్ల నిర్మాణాల ప్రగతి కూడా అధ్వాన రీతిలో ఉందని పనితీరు మెరుగుపరచుకొని పురోగతి సాధించాలన్నారు. జిల్లాలోని పట్టణ ప్రాంతాలలోని 850 గృహ నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు 1.94 కోట్ల రూపాయలు తమ ఖాతాల్లో జమ అయిందన్నారు. అలాగే గ్రామీణ ప్రాంతాలలో నిర్మాణాలు పూర్తి చేసుకున్న 80 మంది లబ్ధిదారులకు 25 లక్షల రూపాయలు జమ అయినట్లు కలెక్టర్ తెలిపారు. ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకుంటే సంబంధిత మొత్తాలు లబ్ధిదారుల ఖాతాలలో జమ అవుతాయన్న విషయాన్ని లబ్ధిదారులకు తెలియజేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. వచ్చే వారానికి మంచి పురోగతి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు.

# జీవితంలో మనిషి ఎలా ఉండాలో రామాయణం తెలుపుతుంది.

## -వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 17:
నంద్యాల నియోజకవర్గ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహం దగ్గర వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘ సభ్యులు ఏర్పాటుచేసిన పలు కార్యక్రమంలో పాల్గొన్నారు . అలాగే దేవనగర్ లో ఉన్న వాల్మీకి మహర్షి దేవాలయం ను సందర్శించి వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు అనంతరం దేవనగర్ నందు అన్నదాన కార్యక్రమాన్ని ఎన్ఎండి ఫిరోజ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని యువనేత నారా లోకేష్ గత పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ ఉత్సవంలా వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు వాల్మీకి రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు. ఒక భార్య ఎలా ఉండాలో సీతాదేవి రాముని చరిత్ర రామాయణంలో రచించిన అద్భుతమైన కవి అన్నారు అన్నదమ్ములు ఎలా ఉండాలో రామ్ లక్ష్మణులు మెలిగిన తీరును రామాయణంలో ప్రస్తావించారన్నారు .అదేవిధంగా నమ్మకస్తుడిగా ,విశ్వాస ప పాత్రుడిగా హనుమంతుడు రాముడు అనుబంధాన్ని రామాయణంలో చూపించారు. ఒక దుర్మార్గుడు రావణాసురుడు అప్పట్లో వ్యవహరించిన అనుబంధం పై ఎంతో చాకచక్యంగా రామాయణంలో మానవీయ కథనాలను ప్రపంచానికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి అని కొనియడారు. వాల్మీకి మహర్షికి ఎవరు సాటిలేరని అభివర్ణించారు.
ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాభున్నిసా , మున్సిపల్ కమిషనర్ నిరంజన్ రెడ్డి , టీడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్ర రావు , మార్కెట్ డైరెక్టర్ తులసి రెడ్డి, నంద్యాల టిడిపి కౌన్సిలర్లు కండే శ్యామ్ సుందర్ లాల్ , నాగార్జున ,జైనాబి , శ్రీదేవి మరియు జాతీయ వాల్మీకి పోరాట సమితి ఉపాధ్యక్షులు బోయ రామకృష్ణ ప్రధాన కార్యదర్శి బి గోవింద నాయుడు కార్యదర్శి పివి రమణ , సివి శివ (ఆర్.ఎం.పి) , వాల్మీకి నాయకులు చందు, సుందర్, పరమటూరు శేఖర్, మునగాల శీను, కాశన్న, గురప్ప, తిమ్మయ్య, వెంకటరాముడు, కానాల వెంకటేశ్వర్లు, లాలప్ప, బాల తిమ్మయ్య, అంజి, రాంబాబు , మాజీ కౌన్సిలర్లు దస్తగిరి , కృపాకర్ , దేవనగర్ వెంకటసుబ్బయ్య , వడ్డే జనార్ధన్ , విజయ గౌరీ , బింగుమల్లె శ్యాంసుందర్ గుప్తా, బద్రి శెట్టి రవికుమార్ పృధ్వీరాజ్ యాదవ్, సుధాకర్, కాజా, టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, శ్రీను వాల్మీకి నాయకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.